నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

నల్లగొండ

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023
NALGONDA
పేజీలు PAGES : 12

వివరాలు IV లో..

- ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి ఒక పాఠశాలలో ప్రారంభం
- ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు
- త్వరలో దశల వారీగా అన్ని పాఠశాలల్లో అమలు
- ఉమ్మడి జిల్లాలో 2లక్షలకు పైగా విద్యార్థులకు ప్రయోజనం

నేటి నుంచే సీఎం అల్పాహారం

అర్ధాకలితో ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇక నుంచి ఉదయం టిఫిన్ కూడా పెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే ప్రార్థన కంటే ముందే రాగి జావ, ఉడికించిన గుడ్డు ఇస్తుండగా.. ఇక నుంచి రోజూ ఉదయం కిచిడి, పొంగల్, ఉప్మాతో కూడిన అల్పాహారం అందించనున్నది. దీనికి 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం'గా నామకరణం చేసింది. మొదట ప్రయోగాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక పాఠశాలలో అమలు చేయాలని నిర్ణయించగా.. ఎంపిక చేసిన బడుల్లో శుక్రవారం ప్రారంభించనున్నారు. జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితోపాటు ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తర్వాత దశల వారీగా అన్ని పాఠశాలల్లో ఈ పథకం అమలు చేయనుండగా నల్లగొండ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 2,819 ప్రభుత్వ బడుల్లోని 2లక్షలకు పైగానిరుపేద విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నది. ప్రభుత్వ నిర్ణయంపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ)

సూర్యాపేటలో వెయ్యి పడకల ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

సీఎం కేసీఆర్ పాలనలో అన్నీ సంచలనాలే..

'ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరి ఊహలకూ అందని రీతిలో అందిస్తున్న పాలనలో అన్నీ సంచలనాత్మకాలే. తొమ్మిదేండ్లుగా జోరుగా కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమమే అందుకు నిదర్శనం. ఆయన ముందు చూపుతోనే అన్ని రంగాల అభివృద్ధితోపాటు మెరుగైన ప్రభుత్వ వైద్యం, వైద్య విద్య మరింత చేరువయ్యాయి' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రూ.200 కోట్లతో నిర్మించనున్న వెయ్యి పడకల ప్రభుత్వ సర్వజన వైద్యశాల (టీచింగ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి) భవనానికి ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి మంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల అభివృద్ధితోపాటు వైద్యారోగ్య సేవల్లోనూ యావత్ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలను విస్తరించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పల్లె, బస్తీ దవాఖానలను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అంతకుముందు మంత్రి పెన్‌పహాడ్‌లో 10వేల మెట్రిక్ టన్నుల గోదాము, దురాజ్‌పల్లిలో లింగమంతుల ఆలయ రాజగోపురాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

–సూర్యాపేట టౌన్, అక్టోబర్ 5

తొమ్మిదేండ్లుగా జోరుగా అభివృద్ధి, సంక్షేమం

ముఖ్యమంత్రి ముందుచూపుతోనే చేరువైన వైద్య విద్య

యావత్ దేశానికే ఆదర్శంగా జిల్లాకో మెడికల్ కళాశాల

అభివృద్ధిలో మనతో సరితూగే రాష్ట్రమే లేదు

రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతాలు సృష్టించుకుందాం

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటలో 1000 పడకల ప్రభుత్వ దవాఖాన భవనానికి శంకుస్థాపన

2 లో..

మధ్య పేజీల్లో..

పైరవీలు, డబ్బులకు చెల్లుచీటి

పక్కాగా పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి

నల్లగొండ, సూర్యాపేట జిల్లాల నుంచి 1,249 మంది కానిస్టేబుళ్లుగా ఎంపిక

యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి రాచకొండ పరిధిలో పెద్దసంఖ్యలో అవకాశం

సాధారణ కుటుంబాల నుంచి ఎక్కువ మంది సెలెక్ట్

హర్షం వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు, కుటుంబ సభ్యులు



ప్రతిభకు పట్టాభిషేకం

స్వరాష్ట్రంలో పారదర్శకతకు పెద్దపీట

సమైక్య పాలనలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో అనేక అవకతలు, ఆరోపణలకు ఆస్కారం ఉండేది. దాంతో ప్రతిభ కలిగిన వారికి కొన్ని సార్లు అన్యాయం జరిగేది. రాత పరీక్షలో మాల్ ప్రాక్టీస్ లేదా పైలటింగ్, ఇంటర్వ్యూల్లో అక్రమాలు జరిగేవన్న విమర్శలు ఉన్నాయి. పైరవీకారులు, డబ్బున్నోళ్లకే ఎక్కువగా పోలీసు ఉద్యోగాలు దక్కేవని చెప్పుకునేవారు. కాగా స్వరాష్ట్రంలో సర్కార్ కొలువుల నియామకాల్లో అక్రమాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. దాంతో ప్రతిభనే గీటురాయిగా ఉద్యోగాల ఎంపిక జరుగుతున్నది. బుధవారం వెలువడిన కానిస్టేబుళ్ల ఫలితాల్లో ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతిభ కనబర్చిన అభ్యర్థులే ఉద్యోగాలు సాధించారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో మొత్తం 1,249 మంది కానిస్టేబుళ్లుగా ఉద్యోగాలు సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లావాసులు రాచకొండ పరిధిలో కొలువులు కొట్టారు. మొత్తంగా నిరుపేద కుటుంబాలకు చెందినవారే ఎక్కువ మంది ఉన్నారు. రూపాయి ఖర్చు కాకుండా, ఎవరి పైరవీ లేకుండా ఉద్యోగాలు రావడంతో ఆయా కుటుంబాల్లో సంతోషం వెల్లువిరుస్తున్నది. ఆగస్టులో వెలువడిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ఐ) పోస్టుల భర్తీ కూడా పూర్తి పారదర్శకంగా జరిగిన విషయం తెలిసిందే.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ)

సీఎం కేసీఆర్ పాలనలో అందరికీ సమాన విద్య

విజేతలకు జ్ఞాపిక అందజేస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి

కార్పొరేట్ స్థాయిలో నిరుపేద విద్యార్థులకు చదువు

మన దగ్గర ఉన్నన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు మరెక్కడా లేవు

ఉమ్మడి జిల్లా స్థాయి స్పోర్ట్స్‌మీట్ ముగింపులో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మాడ్గులపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

IV లో..

పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు

నల్లగొండ జిల్లాలో 7 సీసీఐ కేంద్రాలు

ఈ నెల చివరి వారం నుంచి కొనుగోళ్లు!

క్వింటాకు మద్దతు ధర రూ.7,020

విక్రయాలకు బయోమెట్రిక్ తప్పనిసరి

జిల్లాలో 39.44 లక్షల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అంచనా

3 లో..